ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 12.05.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

**1.** సైబర్ సురక్షిత భారతావనిని నిర్మించే దిశగా ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.

**2.** ఈనెల 14, 15 తేదీలలో బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది.

**3.** నీట్ (UG) పరీక్ష పేపర్ లీక్ ఘటనకు పాల్పడిన వారిని పట్టుకుని జైలుకు పంపుతామని, విద్యార్థుల భవిష్యత్తుపై ఎటువంటి ప్రతికూల ప్రభావం పడకుండా చూస్తామని ప్రభుత్వం తెలిపింది.

**4.** బీహార్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో రేపు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన తుపాను వచ్చే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

**SHAH - CYBER SECURITY**

సైబర్ సురక్షిత భారతావనిని నిర్మించే దిశగా ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. బ్యాంకింగ్, డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో సైబర్ ఆర్థిక మోసాలను అరికట్టడానికి, నకిలీ ఖాతాలను నియంత్రించడానికి - ఇండియన్ సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్, రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్‌తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. మోసాల ముప్పుపై సమాచారాన్ని పంచుకోవడం, కార్యాచరణ సమన్వయం ద్వారా మోసాలను ముందే గుర్తించి అరికట్టే వ్యవస్థలను బలోపేతం చేయడం ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యం. ఈ సందర్భంగా అమిత్ షా సోషల్ మీడియాలో స్పందిస్తూ... ఇండియన్ సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్

'సస్పెక్ట్ రిజిస్ట్రీ' డేటాను AI ఆధారిత ఫ్రాడ్ డిటెక్షన్ సిస్టమ్‌కు అనుసంధానించడం ద్వారా నకిలీ ఖాతాలను వేగంగా గుర్తించి తొలగించవచ్చని తెలిపారు. ఇది సైబర్ నేరాలకు వ్యతిరేకంగా ప్రజలకు తదుపరి తరం రక్షణ కవచంగా పనిచేస్తుందని హోం మంత్రి పేర్కొన్నారు.

**NSD**

**REV MEA WEEKLY BRIEFING**

ఈనెల 14, 15 తేదీలలో బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సమావేశానికి విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అధ్యక్షత వహిస్తారు. ఈరోజు న్యూఢిల్లీలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాకు వివరాలు వెల్లడిస్తూ... ఈ సమావేశంలో బ్రిక్స్ సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాల విదేశాంగ మంత్రులు, ప్రతినిధుల బృందాల అధిపతులు పాల్గొంటారని తెలిపారు. వీరు ప్రధానమంత్రి నరేంద్రమోదీని కూడా కలుస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బ్రిక్స్ సభ్య దేశాల విదేశాంగ మంత్రులు పరస్పర ఆసక్తి ఉన్న ప్రపంచ, ప్రాంతీయ అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకుంటారని జైస్వాల్ చెప్పారు.

**BYTE-RANDHIR JAISWAL**

నేపాల్‌తో భారత్ బహుముఖ సంబంధాలను కలిగి ఉందని చెబుతూ జైస్వాల్... నేపాల్ ఎన్నికల అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ ప్రధాని బాలేంద్ర షాకు అభినందనలు తెలిపి, వారితో మాట్లాడారని ఆయన పేర్కొన్నారు. ఇది భారత్-నేపాల్ మధ్య ఉన్న దృఢమైన స్నేహాన్ని, సాంప్రదాయ సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో భారతదేశం అచంచలమైన నిబద్ధతను తెలియజేస్తుందని జైస్వాల్ చెప్పారు.

**NSD**

**JITENDRA - PENSION ADALAT**

రేపు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో 16వ పెన్షన్ అదాలత్‌కు కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అధ్యక్షత వహిస్తారు. 37 మంత్రిత్వ శాఖలు, విభాగాలకు సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 985 పెన్షన్ ఫిర్యాదులను తక్షణ పరిష్కారం కోసం ఈ అదాలత్‌లో చేపట్టనున్నారు. 2017లో ప్రారంభమైనప్పటి నుండి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో

ఉన్న, సంక్లిష్టమైన పెన్షన్ ఫిర్యాదులను పెన్షన్ అదాలత్‌లు సమర్థవంతంగా పరిష్కరించాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇప్పటి వరకు నిర్వహించిన 15 పెన్షన్ అదాలత్‌ల ద్వారా దాదాపు 28 వేల కేసులు చేపట్టగా, అందులో సుమారు 20 వేల కేసులు అక్కడికక్కడే పరిష్కారమయ్యాయి.

**NSD**

**PM-FIVE NATION TOUR:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ శుక్రవారం నుండి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే, ఇటలీ దేశాలలో ఆరు రోజుల పాటు పర్యటించనున్నారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా మొదటి దశలో ఆయన శుక్రవారం యూఏఈ చేరుకుంటారు. అక్కడ ఆయన ఆ దేశ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో భేటీ అవుతారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక అంశాలపై, ముఖ్యంగా ఇంధన రంగంలో సహకారంపై చర్చిస్తారు. బలమైన రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక, ప్రజల మధ్య ఉన్న సంబంధాల ఆధారంగా ఏర్పడిన ద్వైపాక్షిక సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే మార్గాలపై కూడా వారు చర్చిస్తారు.

NSD

**GOYAL- CII SUMMIT**

ఆర్థిక, సాంకేతిక, భౌగోళిక, రాజకీయ పరమైన అడ్డంకులు ఎదురైనప్పటికీ, వాటిని అధిగమించే సామర్థ్యం భారతదేశానికి ఉందని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన CII వార్షిక బిజినెస్ సమ్మిట్ 2026లో ఆయన ప్రసంగిస్తూ... విచ్ఛిన్నమైన భౌగోళిక రాజకీయ, వ్యాపార పరిస్థితుల కారణంగా ప్రపంచం ప్రతిరోజు సంక్షోభాలను ఎదుర్కొంటోందని, అయితే భారతదేశం నిలకడగా ప్రతికూలతలను అవకాశాలుగా మార్చుకుందని అన్నారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) ప్రమాణాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుతం దేశంలో దాదాపు పదకొండు నెలల దిగుమతులకు సరిపడా విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయని, ఇది ప్రపంచ వ్యాప్తంగా దేశాన్ని చాలా బలమైన స్థితిలో నిలిపిందని పేర్కొన్నారు. భారత ఆర్థిక పునాదులు పటిష్టంగా ఉన్నాయని నొక్కి చెబుతూ, దేశం ఎప్పుడూ ఒత్తిడికి

లొంగలేదని, సవాలుతో కూడిన సమయాల్లో ఎల్లప్పుడూ మరింత బలంగా ఎదిగిందని గోయల్ అన్నారు.

**బైట్ ... గోయల్**

**NSD**

**NTA- NEET UG PAPER LEAK**

నీట్ (UG) పరీక్ష పేపర్ లీక్ ఘటనకు పాల్పడిన వారిని పట్టుకుని జైలుకు పంపుతామని, తద్వారా విద్యార్థుల భవిష్యత్తుపై ఎటువంటి ప్రతికూల ప్రభావం పడకుండా చూస్తామని ప్రభుత్వం తెలిపింది. నీట్ పరీక్ష రద్దుపై ఈరోజు న్యూఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో NTA డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్ మాట్లాడుతూ... విద్యార్థులకు నీట్ పరీక్ష రుసుమును ఏజెన్సీ తిరిగి చెల్లిస్తుందని తెలిపారు. విద్యార్థుల కోసం NTA తిరిగి పరీక్షను నిర్వహిస్తుందని, దీనిని పారదర్శకంగా నిర్వహిస్తామని, ఈ రీ-ఎగ్జామ్ కోసం ఎటువంటి అదనపు రుసుము వసూలు చేయబోమని చెప్పారు.

**BYTE- ABHISHEK SINGH**

**NSD**

**IMD-WEATHER DAY**

రేపటి వరకు గుజరాత్, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడా, రాజస్థాన్, పశ్చిమ మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. అస్సాం, మేఘాలయ రాష్ట్రాలకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే రేపు అరుణాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. బీహార్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో రేపు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన తుపాను వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా, ఈ వారం పొడవునా రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాలలో రాత్రి వేళల్లో కూడా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండి, వేడి వాతావరణం కొనసాగుతుందని ఐఎండి తెలిపింది.

**NSD**

**IPL:**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో గుజరాత్

టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడతాయి. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

NSD

**TAPAN EP-I 12.05.2026**

**REV MEA WEEKLY BRIEFING**

India will host the BRICS foreign ministers meeting on 14th and 15th of this month. The meeting will be chaired by External Affairs Minister Dr S Jaishankar. Briefing media in New Delhi today, External Affairs Ministry Spokesperson Randhir Jaiswal said that BRICS foreign ministers and heads of delegations from member and partner countries will participate in the meeting. He added that they will also call on Prime Minister Narendra Modi. Mr Jaiswal said that during the meeting, the foreign ministers of BRICS member countries will exchange views on global and regional issues of mutual interest.

**(BYTE-RANDHIR JAISWAL)**

Speaking about India's relations with Nepal, Mr Jaiswal said that India shares multifaceted relations with Nepal. He added that after the elections in Nepal, Prime Minister Narendra Modi had congratulated and spoken to the Prime Minister of Nepal Balendra Shah. Mr Jaiswal highlighted that this conveys India's steadfast commitment to building upon the strong India-Nepal friendship and traditional ties. He added that both sides are now working closely to further deepen the partnership. He also informed that External Affairs Minister Dr S Jaishankar had recently met his Nepalese counterpart Shishir Khanal in Mauritius. He said that India has received an invitation for Foreign Secretary Vikram Misri's visit to Nepal and dates will be finalised as per the mutual convenience of both sides.

**<><>BHANU/PRIYA/DIPENDRA/1734 HRS**

**TAPAN EP-I 12-05-2026**

**GOYAL- CII SUMMIT**

Commerce and Industry Minister Piyush Goyal said that India is capable of strengthening itself against all obstacles, be they economic, technological, or geopolitical. Speaking at the CII Annual Business Summit 2026 in New Delhi, he said that the world is facing crises every day due to fragmented

geopolitical and business conditions, but India has consistently converted adversity into opportunity. Referring to International Monetary Fund standards, he said that the country currently has foreign exchange reserves sufficient to cover nearly eleven months of imports, placing the country in a very strong position globally. Highlighting the Indian economic fundamentals as robust, Mr Goyal stated that the country has never buckled under pressure and has always emerged stronger during challenging times.

**Byte- Piyush Goyal**

Mr Goyal asserted that Indian businesses must work collectively to strengthen the domestic industry as geopolitical and economic disruptions reshape global trade. The Minister noted that India has achieved a record year in exports, with total exports estimated at around 863 billion dollars.

**<><>SHIVANG/MAIL/AMAN/ 1633 HRS**

**TAPAN EP-I 12-05-2026**

**SHAH - CYBER SECURITY**

Union Home Minister Amit Shah has said that the Narendra Modi government is working tirelessly towards building a cyber-secure Bharat. However, he emphasized that mule accounts remain a major challenge in curbing cyber crimes. The Indian Cyber Crime Coordination Centre (I4C) today signed an MoU with Reserve Bank Innovation Hub to strengthen collaboration in combating cyber-enabled financial frauds and curtailing mule accounts across the banking and digital payments ecosystem. The MoU aims to facilitate cooperation in the areas of fraud-risk intelligence sharing, analytical support, and operational coordination for strengthening proactive fraud detection and prevention mechanisms. In a social media post, Mr Shah said, the move will swiftly detect and cull hidden mule accounts by feeding the data from the I4C's Suspect Registry to the AI-driven fraud detection system. Home Minister said, this will serve the citizens as their next gen shield against cyber crime.

**<><>DIPENDRA/1705**

**TAPAN EP-I 12-05-2026**

**JITENDRA - PENSION ADALAT**

Minister of Personnel, Public Grievances and Pensions Dr Jitendra Singh will chair 16th Pension Adalat at Vigyan Bhawan in New Delhi tomorrow. 985 long pending pension grievances, pertaining to 37 Ministries and

Departments will be taken up in the Adalat for on-the-spot redressal. Department of Pension and Pensioners' Welfare said, the Pension Adalats have proved their utility as an effective forum for resolving long-pending and complicated pension grievances since its inception in 2017. Around 28 thousand cases have been taken up through 15 Pension Adalats held so far, of which around 20 thousand have been redressed on the spot, reflecting a success rate of over 71 per cent. The balance cases have also been redressed, subsequent to the respective Pension Adalats through Inter-Ministerial review meetings.

**<><>DIPENDRA/1716**

**TAPAN EP-1 12.05.2026**

**NTA- NEET UG PAPER LEAK**

Government today said those who are involved in the alleged NEET (UG) paper leak incident will be nabbed and jailed so that the future of students are not adversely impacted. Addressing a press conference on NEET Exam Cancellation in New Delhi, DG National Testing Agency Abhishek Singh said that the agency will refund the amount of NEET (UG) Examination fees to students. He said, NTA will conduct a re-exam for students and it will be done in a fair manner and no additional fee will be charged for the re-exam. He further stated that if there is even the slightest doubt regarding the integrity of the examination process, the appropriate decision in such a scenario is to cancel the examination.

**Byte- Abhishek Singh**

**<><>AMAN/1732 HRS**

**SWATI DP-I 12.05.2026**

**IMD-WEATHER DAY**

The India Meteorological Department (IMD) has forecast Heat Wave conditions at isolated places over Gujarat, Madhya Maharashtra, Marathwada, Rajasthan and West Madhya Pradesh till tomorrow. The Met Department has issued an orange coloured warning for heavy to very heavy rainfall over Assam and Meghalaya and also predicted heavy rainfall conditions over Arunachal Pradesh, Sub Himalayan West Bengal and Sikkim tomorrow. Bihar and Uttarakhand are also likely to witness thundersquall

with wind speed reaching upto 60 Kilometres per hour tomorrow. Further, the IMD has said that Warm Night Conditions are expected to prevail at isolated places over Rajasthan throughout this week.

**<><>ROHAN/BHANU/1333 HRS**

**IPL CRICKET**

In IPL Cricket, Gujarat Titans will take on Sunrisers Hyderabad in Ahmedabad today. The match will begin at 07.30 PM Indian time.